# గుంతలమయంగా రహదారులు

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- ప్రారంభానికి నోచుకోని బైపాస్ రోడ్డు పనులు

**డోర్నకల్:** గార్ల–డోర్నకల్ మార్గంలో బుద్దారంతండా మీదుగా డోర్నకల్ పెట్రోల్‌బంక్ బైపాస్ రోడ్డు గుంతలమయమై పూర్తిగా ధ్వంసం కావడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. గార్ల వైపు నుంచి డోర్నకల్ మీదుగా నడిచే వాహనాలు బైపాస్ మార్గంలో గుంతల రోడ్డులో ప్రయాణించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. పట్టణంలోని అంబేడ్కర్‌నగర్, రైల్వే ఆసుపత్రి, శాంతినగర్, గాంధీసెంటర్, మెయిన్ రోడ్డు, బ్యాంక్ స్ట్రీట్, పాత డోర్నకల్ మీదుగా వాహనాల రాకపోకలకు మూలమలుపులు, ట్రాఫిక్‌తో అంతరాయం కలుగుతుండటంతో గతంలో బుద్దారంతండా, యాదవగనర్ మీదుగా బీటీ రోడ్డు నిర్మించారు. అప్పట్లో రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడం, భారీ వాహనాల రాకపోకలతో రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి.

బుద్దారంతండా మార్గంలో రోడ్డు ధ్వంసం కావడంతో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.6కోట్ల నిధులతో గార్ల రైల్వే గేటు సమీపం నుంచి గొల్లచర్ల ఆర్అండ్‌బీ రోడ్డులోని సమ్మర్ స్టోరేజీ వరకు 1.7కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. 2023 అక్టోబర్ 2న అప్పటి ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్డులో కొంతభాగం ప్రభుత్వ రోడ్డు ఉండగా మిగిలిన రోడ్డు కోసం 8ఎకరాల రైతుల భూమిని గుర్తించి, ఆర్‌డీఓ కార్యాలయంలో నివేదిక సమర్పించారు. డోర్నకల్ పరిధి నుంచి ఆరెకరాలు, గార్ల నుంచి రెండెకరాల భూమిని గుర్తించిన రెవెన్యూ అధికారులు నివేదిక అధికారులకు అందించారు. రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి రెండేళ్లు పూర్తయినా నేటికీ రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. మరోవైపు గార్ల బైపాస్ రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో భారీ లారీలు, ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా రాకపోకలు సాగిస్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి గార్ల బైపాస్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


బుద్దారంతండా సమీపంలో ధ్వంసమైన రోడ్డు


డోర్నకల్ పెట్రోల్‌బంక్ సమీపంలో పగిలిన సీసీ రోడ్డు


రోడ్డుపై ఏర్పడిన గుంతలు

# రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక

**మహబూబాబాద్ అర్బన్:** జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి తైక్వాండో అండర్–14 పోటీల్లో మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీ పాఠశాల విద్యార్థులు సైఫ్‌అలీ, హర్షిత్‌లు రాష్ట్రస్థాయి తైక్వాండోకు ఎంపికవ్వడంతో బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఈనెల 10వ తేదీన నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో తమ విద్యార్థులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో మైనార్టీ గురుకుల పాఠశాల పీడీ నసీరుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, పీడీ

# ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలి


ర్యాలీ నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

**మహబూబాబాద్ రూరల్:** సర్పంచ్ ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వచ్ఛందంగా జరగాలని కోరుతూ మహబూబాబాద్ మండలంలోని గడ్డిగూడెం గ్రామంలో భగత్ సింగ్ యువ కమిటీ ఆధ్వర్యంలో న్యాయమైన ఎన్నికల కోసం అవగాహన ప్రచారం బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఈ సందర్భంగా భగత్ సింగ్ యువ కమిటీ నిర్వాహకుడు తాటి చందు, అధ్యక్షుడు డి.శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు ఎస్.హరీశ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు ఓటు విలువ, ప్రజాస్వామ్య ప్రాముఖ్యత, డబ్బు లేదా బహుమతుల ఆధారంగా ఓటు వేయడం వల్ల కలిగే నష్టాలు గురించి చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతీ ఓటు నిజాయితీగా వేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో పోస్టర్ ప్రచారం కార్యక్రమాలు చేపట్టారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

- మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

**కురవి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ విమర్శించారు. బుధవారం మండలంలోని బలపాల గ్రామంలో అదే గ్రామానికి చెందిన మండల రైతు బంధు సమితి మాజీ కోఆర్డినేటర్ ముండ్ల రమేశ్ గత రెండేళ్లుగా తటస్థంగా ఉండి, సొంత గూటికి వచ్చాడు. రెడ్యానాయక్ బీఆర్ఎస్ కుండువా కప్పి ఆహ్వానించారు. లింగ్యాతండాకు చెందిన కొన్ని కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లు దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, కొండపల్లి శ్రీదేవి, నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, సైదులు, రవినాయక్, రాజునాయక్, వెంకన్న, నాగేశ్వర్‌రావు, రాంలాల్, బాలవర్ధన్, చంద్రారెడ్డి, బొజ్యానాయక్, రమేష్, గణేష్, రామునాయక్ పాల్గొన్నారు.


పార్టీ కండువా కప్పుతున్న రెడ్యానాయక్

# యువతి ఆత్మహత్య

**గార్ల:** ఓ యువతి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఎస్కె రియాజ్‌పాషా బుధవారం తెలిపారు. గార్ల గ్రామ పంచాయతీ జీవంజిపల్లి కి చెందిన బండారి అనూష(22) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, మతిస్థిమితం సక్రమంగా లేక జీవితంపై విరక్తి చెంది ఇంట్లో తల్లిరేషన్ దుకాణంకు వెళ్లడంతో ఇంటి దూలంకు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు చిన్న వయస్సులోనే తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతురాలి తల్లి ఉమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.


అనూష (ఫైల్)

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం

**పెద్దవంగర:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ఇంట్లో మంటలు చెలరేగి ఇంట్లో సామగ్రి దగ్ధమైన సంఘటన మండల బుధవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన ముత్యాల రామచంద్రు, కుటుంబ సభ్యులతో కలిసి వ్యవసాయ పనులకు వెళ్లారు. ఈక్రమంలో ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇరుగుపొరుగు వారు ఇంటికి విద్యుత్ సరాఫరా నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో బియ్యం, దుస్తులతోపాటు గృహోపకరణాలు దగ్ధమై సుమారు రూ.35వేల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు రామచంద్రు తెలిపాడు.


దగ్ధమైన గృహోపకరణాలు

# స్థానిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు


ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎంపీడీఓ, ఎస్సై

**తొర్రూరు:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీడీఓ కూస వెంకటేశ్వర్లు తెలిపారు. డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ నిమిత్తం ఏర్పాట్లను బుధవారం అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ...పల్లె ఓటర్ల తుది జాబితా, బ్యాలెట్ పెట్టెలు, కరదీపికలు, ముద్రణ సామాగ్రిని ఇప్పటికే సిద్ధం చేశామన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ చేయాలి

**గంగారం:** మండలంలోని దుబ్బగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మామిడిగూడెంలో 5,6,7,8 వార్డులు ఉన్నాయి. ఈవార్డులలో ఎస్సీ (నేతకాని) ప్రజలు మొత్తం ఉన్నారని, ఈవార్డులను ఎస్టీ రిజర్వేషన్‌గా ఇచ్చారని, తక్షణమే ఎస్సీ రిజర్వేషన్‌కు మార్చాలని మామిడిగూడెం ప్రజలు కోరుతున్నారు. రిజర్వేషన్ మార్చని ఎడల ఎన్నికలను బహిష్కరిస్తామని గ్రామస్తులు తెలిపారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు.

# సొంత భవనాలు లేక ఇబ్బందులు


ఆయుర్వేద భవనంలో అంగన్‌వాడీ కేంద్రం

**నెల్లికుదురు:** ఇనుగుర్తి మండలంలోని చిన్నముప్పారం గ్రామంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ సెంటర్‌లో సౌకర్యాలు లేక పిల్లలు, గర్భిణీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్లకు సొంత భవనాలు లేవన్నారు. దీంతో గ్రామంలోని ఆయుర్వేద వైద్యశాలలో గ్రామంలోని రెండు అంగన్‌వాడీ సెంటర్‌లు నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ సెంటర్లకు సొంత భవనాలు ఏర్పాటు చేసి పిల్లలు గర్భిణీలకు పౌష్టికాహారం సక్రమంగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి

**గూడూరు:** విధిగా పోషకాహారం తీసుకోవాలని సూపర్‌వైజర్ రాజేశ్వరి అన్నారు. మండలంలోని పడమటితండా జీపీ పరిధిలోని పూల్యాతండా, బీరన్నతండా అంగన్‌వాడీ కేంద్రాలలో బుధవారం పోషణ మాసోత్సవం నిర్వహించారు.

**పోషకాహారంతో ఆరోగ్యం**

**మరిపెడ రూరల్:** పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంతోనే తల్లీబిడ్డల ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందని ఐసీడీఎస్ సీడీపీఓ ఎల్లమ్మ అన్నారు. బుధవారం మండలంలోని ఎడ్జెర్ల గ్రామ పంచాయతీ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాస సంబురాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీసీడీపీఓ తేజ కల్యాణి, సూపర్ వైజర్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.


గూడూరు: పూల్యాతండాలో పోషణమాస వేడుకలు

# గార్లనుంచి సీపీఐ పోటీకి సిద్ధం


మాట్లాడుతున్న విజయసారథి

**గార్ల:** గార్ల జెడ్పీటీసీ స్థానానికి సీపీఐ పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు వ్యతిరేకంగా తమతో కలిసి వచ్చే పార్టీలతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తామన్నారు. మండలంలో 4ఎంపీటీసీ స్థానాల్లో, జెడ్పీటీసీ స్థానానికి చేస్తున్న సీపీఐ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాసరావు, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, ఎస్.కృష్ణమూర్తి, పోతుల నరసింహరావు, జనార్దన్, భిక్షమయ్య, వీరన్న, మాగం లోకేష్, సుధాకర్‌రెడ్డి, సదారంజన్, రాంబాబు, లాలు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా చెట్ల నరికివేత

**దంతాలపల్లి:** గ్రామాలలో పచ్చదనం పారిశుద్ధ్యం కోసం ప్రభుత్వం లక్షలు ఖర్చు చేసి మొక్కలు నాటుతుంటే కొంతమంది వ్యక్తులు తమ స్వప్రయోజనం కోసం ప్రభుత్వ లక్ష్యాలను నీరు కారుస్తున్నారు. మండలంలోని రామానుజాపురం గ్రామంలో ఓ వ్యక్తి బియ్యం పట్టే మిల్లు నిర్మాణం చేశాడు. ఆ మిల్లుకు అవసరమైన విద్యుత్ కోసం మండలంలోని వేములపల్లి గ్రామంలోని విద్యుత్ ఉపకేంద్రం నుంచి మిల్లు వద్దకు విద్యుత్ లైన్ తీయడం కోసం సదరు వ్యక్తి ప్రయత్నిస్తున్నాడు. ఈక్రమంలోనే రామానక్రాస్‌రోడ్డు వద్ద నుంచి వేములపల్లి క్రాస్ రోడ్డు వరకు సూర్యాపేట ప్రధాన రాహదారికి పక్కన ప్రభుత్వం నాటిన చెట్లను బుధవారం ఎలాంటి అనుమతులు లేకుండానే నరికాడు. ప్రభుత్వం పచ్చదనం, పారిశుద్ధ్యం కోసం పెంచుతున్న ప్రభుత్వ చెట్లను నరికిన సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


రోడ్డు పక్కన నరికిన చెట్లు

## బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

**బయ్యారం:** ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుంచి బెనిఫిట్స్ రాకముందే ప్రాణాలు పోతున్న పరిస్థితులు ఉన్నాయని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.రమేశ్ అన్నారు. మండల కేంద్రంలో ఇటీవల మరణించిన రిటైర్డ్ ఉపాధ్యాయులు శంకరయ్య సంతాప సభ బుధవారం నిర్వహించగా ఆయన మాట్లాడారు. ఇప్పటికైనా బెనిఫిట్స్‌ను వెంటనే చెల్లించి రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రాణాలను కాపాడాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు భావ్‌సింగ్, ఉప్పలయ్య, యాదగిరి, శ్రీనివాస్, రామేశ్వరరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, శ్రీలత పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం**

**పెద్దవంగర:** స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ఇన్‌చార్జ్ విజయ్‌పాల్ రెడ్డి అన్నారు. అవుతాపురం, పోచంపల్లి, గంట్లకుంట ఎంపీటీసీ క్లస్టర్ పరిధి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గోవర్ధన్ రెడ్డి, ప్రవీణ్‌రావు, నెహ్రూనాయక్, రాజు యాదవ్, మధన్‌మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

**నిందితులను కఠినంగా శిక్షించాలి**

**గార్ల:** నల్లగొండ పట్టణంలో కళాశాలకు బయలుదేరిన బాలికపై అత్యాచారం చేసి హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని పీఓడబ్ల్యూ మండల కార్యదర్శి గోళ్ల సుజాత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

**ఈ–కేవైసీ చేయించుకోవాలి**

**మరిపెడ రూరల్:** జాతీయ ఉపాధి హామీ పథకం కార్డు కలిగిన ప్రతీ ఒక్కరు ఈ–కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని బోట్యతండా ఫీల్డ్ అసిస్టెంట్ డీఎస్ రవి సూచించారు. బుధవారం తండాల్లో ఈకేవైసీ కార్యక్రమాన్ని చేపట్టాడు.

**బీసీలకు కేటాయించాలి**

**గార్ల:** ఏజెన్సీ ప్రాంతమైన గార్ల మండల జెడ్పీటీసీ స్థానంను బీసీలకు కేటాయించాలని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజుయాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక వర్తకసంఘం భవనంలో ఆయన మాట్లాడారు. ఈసమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు చెవుల మహేష్‌యాదవ్, జిల్లా కార్యదర్శి నసర్ల బాబూరావు యాదవ్, గజ్జి రామయ్య, లింగయ్య, రామయ్య పాల్గొన్నారు.

**నివాళి**

**మహబూబాబాద్ అర్బన్:** జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మానవహక్కుల నేత డాక్టర్ బాలగోపాల్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ, ప్రభుత్వ పాఠశాల రిటైర్డ్ హెచ్ఎం మైస శ్రీనివాసులు బాలగోపాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**సీజేఐపై దాడి హేయమైన చర్య**

**తొర్రూరు:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి హేయమైన చర్య అని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. సుప్రీం కోర్టులో సీజేఐపై న్యాయవాది దాడిని ఖండిస్తూ బుధవారం డివిజన్ కేంద్రంలో మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, నాయకులు ఊడుగుల రాములు, జక్కుల యాకయ్య, సెగ్యం యాకయ్య, చింతా నవీన్, వెంకన్న, వెంకటయ్య పాల్గొన్నారు.

**రంగోత్సవ్‌లో పతకాలు**



**కురవి:** రంగోత్సవ్ సెలబ్రేషన్స్ ఆల్ ఇండియా ఆర్ట్ కాంపిటీషన్స్ ముంబై సంస్థ నిర్వహించిన పోటీలో మండలంలోని రాజోలు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 20మంది విద్యార్థులు పతకాలు సాధించినట్లు పాఠశాల హెచ్ఎం ఎస్.రఘువేందర్ తెలిపారు. బుధవారం విద్యార్థులను, ఆర్ట్ టీచర్ ప్రభాకర్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్, మోహన్, సురేష్, రవికుమార్, రాజేశ్వరీ, కిషన్ పాల్గొన్నారు.

**ఆర్థికసాయం**

**కురవి:** సీరోలు మండలం రూప్లానాయక్ తండాలో ఇస్లావత్ రవీందర్ మృతి చెందాడు. ఈమేరకు ప్రముఖ పారిశ్రామిక వేత్త కిసాన్ పరివార్ అధినేత నానావత్ భూపాల్‌నాయక్ రూ.10వేలను పంపించగా వాటిని సంస్థ సీరోలు మండల బాధ్యుడు బానోత్ విష్ణునాయక్, జిల్లా కోఆర్డినేటర్ హరిబాబులు బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

**గంజాయి పట్టివేత.. కేసు నమోదు**

**కురవి:** అక్రమంగా ఎండు గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు సీరోలు ఎస్సై సంతోష్ బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సీరోలు మండలం రూప్లా తండా శివారు జగ్యా తండాకు చెందిన తేజావత్ సాయిదీపక్ అనే వ్యక్తి తన బ్యాగులో 400గ్రాముల ఎండు గంజాయిని తీసుకుని హైదరాబాద్‌కు వెళ్తుండగా పక్కా సమాచారంతో పట్టుకోవడం జరిగిందని, అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

**టెట్‌పై రివ్యూ పిటిషన్ వేయాలి**

**కేసముద్రం:** రాష్ట్ర ప్రభుత్వం టెట్‌పై రివ్యూ పిటిషన్ వేయాలని, సిలబస్, క్వాలిపై మార్కులు మార్చాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి హుస్సేన్, అధ్యక్షుడు భూక్య శ్రీను, కల్యాణ్ పాల్గొన్నారు.

**సభకు తరలిన సీఐటీయూ నాయకులు**

**మరిపెడ రూరల్:** హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న సీఐటీయూ రాష్ట్ర మహాసభలకు మండలం నుంచి పలువురు సీఐటీయూ నాయకులు బుధవారం తరలివెళ్లారు. కార్యక్రమంలో కొండ ఉప్పలయ్య, కొండ వెంకన్న, రుషిపాక ముత్తయ్య ఉన్నారు.

**రేపటినుంచి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు**


**చిన్నగూడూరు:** మండలంలోని ఆయా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అండర్–14, అండర్–17 విభాగంలో ఈనెల 10నుంచి మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**ముగింపు వారోత్సవాలు**

**కురవి:** సుప్రీంకోర్టు సీజేపై ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రోద్బలంతోనే దాడి జరిగిందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. బుధవారం మండలంలోని రాజోలు గ్రామంలో కేవీపీఎస్ 28వ ఆవిర్భావ వారోత్సవాల ముగింపు సందర్భంగా గోపి రాఘవులు, నల్ల వెంకటయ్య జెండా ఎగురవేశారు కార్యక్రమంలో చీపిరి యాకయ్య, రాయల మనోహర్, గోపి రామ్మూర్తి, గొల్లపల్లి భిక్షపతి, కృష్ణ, నల్ల శంకర్, బూర్గుల శ్రీను పాల్గొన్నారు.

## ఎస్సైపై చర్య తీసుకోవాలి

**మహబూబాబాద్ రూరల్:** మహబూబాబాద్ టౌన్ ఎస్సై ప్రశాంత్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ పట్టణంలోని కాకతీయ కాలనీకి చెందిన జల్లి ప్రశాంత్ బుధవారం ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌కు ఫిర్యాదు చేశాడు. ఈసందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ.. ఈనెల 7వ తేదీ మంగళవారం స్థానిక ఓసీ క్లబ్ ఆవరణలో ఓ భార్య భర్తల పంచాయతీ ఉండగా అబ్బాయి తరపున పెద్ద మనిషిగా తాను వెళ్లానని పేర్కొన్నాడు. పంచాయతీ సందర్భంగా అక్కడ జరిగిన తీర్మానం గురించి టౌన్ ఎస్సై ప్రశాంత్ కు వివరించడం కోసమని పోలీస్ స్టేషనుకు వెళ్లి కలవగా తనను అసభ్యకరంగా దూషిస్తూ ఎస్సై మనోవేదనకు గురి చేశాడని తెలిపారు. తనపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తానని, ఇతర పదజాలంతో మాట్లాడి, భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని పేర్కొన్నారు.


మాట్లాడుతున్న ప్రశాంత్

## క్లుప్తంగా

### రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



**డోర్నకల్:** డోర్నకల్ మండలానికి చెందిన నలుగురు విద్యార్థినులు ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 7న హన్మకొండలో జరిగిన జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్–19 ఫుట్‌బాల్ పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థినులు ఆర్.షన్ముకప్రియ, బి.దీపిక, కె.రిషిత, కస్తూర్బా స్కూల్ విద్యార్థిని బి.సుమశ్రీ ప్రతిభ కనబర్చి ఎంపికయ్యారు. ప్రిన్సిపాల్ కృష్ణభాను, పీడీ గోవర్ధన్, ఎస్కె మున్ని, పీఈటీ రవళి అభినందించారు.

### అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానం



**మరిపెడ:** అంతర్జాతీయ తెలుగు సదస్సుకు మరిపెడకు చెందిన ప్రముఖ కవి, రచయిత పెద్దోజు నరేష్‌కు ఆహ్వానం అందింది. తమిళనాడులోని మధురైకామరాజు యూనివర్సిటీలో ఈనెల 9, 10, 11తేదీల్లో తెలుగు అంతర్జాతీయ సదస్సులో నరేష్ 'విశ్వర్షి వాసిలి నేను కావ్యం భగవద్గీత దర్శనం అన్న' అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పిస్తారు.

### పాఠశాలకు అనుమతించాలి



**మహబూబాబాద్ అర్బన్:** జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీం పథకంలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను పాఠశాలకు అనుమతించాలని బీఎస్పీ రాష్ట్ర నాయకుడు దార్ల శివరాజ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో లక్‌పతి, అశోక్, కృష్ణ, గోపి,రవి, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

### కొనసాగింపునకు ఉత్తర్వులు

**కురవి:** మండల కేంద్రంలోని ఫార్మర్స్ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ పర్సన్ ఇన్‌చార్జ్ మేనేజింగ్ కమిటీ(పాలక మండలిని) కొనసాగించేందుకు హైకోర్టు నుంచి ఉత్తర్వులు అందినట్లు సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

**కురవి:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని, ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులందరు భాగస్వామ్యులు కావాలని ఎంఈఓ వి.బాలాజీ అన్నారు. ఇటీవల విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో సర్వీస్ పుస్తకాలలో వివరాలను నమోదు చేయించి బుధవారం ఎంఈఓ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు గుండ్ల విజయ్‌కుమార్, వీరేందర్, వెంకటేష్, ముస్తఫా, వినోద్ కుమార్, రూప్‌లాల్, యాస్మిన్ పాల్గొన్నారు.

### అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

**బయ్యారం:** విధులపై అంకితభావంతో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగికి సమాజంలో ఎప్పటికీ గుర్తింపు లభిస్తుందని మహబూబాబాద్ ఏడీఏ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం బదిలీపై వెళ్తున్న ఏఓ రాంజీ వీడ్కోలు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఏఓను ఏఈఓలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నూతన ఏఓ రాజు, ఏఈఓలు ఎండీ ఫయాజ్, నాగరాజు, తేజస్వీ, సొసైటీ సిబ్బంది తుడుం రాజేష్, సురేష్, సతీష్, మధాకర్ పాల్గొన్నారు.

### ప్రజల కోసం పోరాడే అభ్యర్థులను గెలిపించండి

**నెహ్రూసెంటర్:** నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడే సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థులను స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య, ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్కె మధార్ కోరారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆరేం కోటమ్మ, కవిత, యాకయ్య, నాగన్న పాల్గొన్నారు.

### అఖండ భజన

**మహబూబాబాద్ రూరల్:** భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి వేడుకల్లో భాగంగా మానుకోట శ్రీసాయి మందిరంలో 100 గంటల నామసంకీర్తన, అఖండ భజన బుధవారం ప్రారంభమైంది. కార్యక్రమంలో భగవాన్ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ ఇమ్మడి చంద్రప్రకాష్, ట్రస్ట్ చైర్మన్ వందనం కమల్ కుమార్, కోశాధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.